Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 53] AMARAVATI, MONDAY, 16th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on - 16th December, 2019.

## L. A. BILL No. 53 of 2019.

**A BILL TO ABSORB THE EMPLOYEES OF THE ANDHRA PRADESH STATE ROAD TRANSPORT CORPORATION INTO THE GOVERNMENT SERVICE AND TO PROVIDE FOR MATTERS CONNECTED THEREWITH AND INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India, as follows:-

1. 1) This Act may be called the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Act, 2019. Short tiltle and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint:

2. In this Act, unless the context otherwise requires,- Definitions.

(a) "APSRTC" means the Andhra Pradesh State Road Transport Corporation established under section 3 of The Road Transport Corporations Act, 1950(Act NO.64 of 1950);

(b) "Employees of APSRTC" means such regular employees borne on the rolls of the APSRTC working in the residuary State of Andhra Pradesh defined as per Section 4 read with Section 82 of the Andhra Pradesh Re-organization Act, 2014(Central Act No.6 of 2014), as on the date of the coming into force of this Act;

(c) "Government" means the Government of Andhra Pradesh;

(d) "Government Service" means services in any office or department of the Government;

(e) "Notification" means, a notification published in the Andhra Pradesh Gazette.

Absorption of APRRTC

3. Notwithstanding anything to the contrary contained in "The Andhra Pradesh Prohibition of Absorption of Employees of State Government Public Sector Undertakings Into Public Service Act, 1997." (Act.No.14 of 1997), on and from the date of commencement of this Act, all the employees of the APSRTC shall stand absorbed into Government service into such department, as may be notified by the Government.

Application of Rules.

4. Save as otherwise provided for by the government, by notification specifically applicable to the absorbed employees of APSRTC, all the rules made by or under any law for the time being in force applicable to the State Government employees shall be applicable to the employees of the APSRTC absorbed into government service by virtue of this Act.

Regulation of Service Conditions.

5. It shall be competent for the Government to frame such rules to regulate the service conditions of the absorbed employees of APSRTC, and the same shall bind on the absorbed employees.

Power to remove difficulties.

6. If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government may make such order, by notification in the Andhra Pradesh Gazette for removing such difficulty.

Power to override other laws.

7. The provisions of this Act shall have effect, notwithstanding anything inconsistent therewith contained in any other law for the time being in force.

Power to make rules.

8. (1) The Government shall have power to make such rules generally to carry out the provisions of this Act.

(2) Every rule made under this Act, shall immediately after it is made, be laid before the Legislative Assembly of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions, and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislative Assembly agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified have effect only in such modified form or shall stand annulled, as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Road Transport Act 1950 is enacted in the year 1950 by the Parliament in pursuance of the Legislative competence referable to Entry 43 and 44 of List- I of the Constitution of India as the same having been necessitated.

In exercise of the powers conferred under section 3 of the said Act the State of Andhra Pradesh established APSRTC vide G.O.Ms.No.36, Home (Tr.IV) Dept., dt: 06.01.1958, duly merging Nizam State Railways and Road Transport Department (NSRTD) into the corporation.

Ever since the incorporation with the fleet of buses, APSRTC has been catering to the requirements of the composite State. The management of the corporation was vested with the Board of Directors with the nominees of the State and the Central Government as contemplated under Section 5 subject to general powers of supervision by the State Government, under Section 34 read with Section 45 of the said Act. In the Andhra Pradesh Re-organisation Act, 2014( Act 6 of 2014), APSRTC was included in the Ninth Schedule of the said Reorganisation Act, subject to the division of assets to be under taken by the successor States under Section 68 and 71 of the said Act.

The original initial entity established vide G.O.Ms.No.36 Home (TR-IV) Department dated 06.01.1958 remained in the residuary state regulating its activities in the geography of Andhra Pradesh along with interstate Routes under Motor Vehicles Act. It has been generally seen that the operations of APSRTC for various reasons were found to be uneconomical and it has been reeling under accumulated losses by virtue of its operations and for various reasons. It was also in the public domain as to how the precarious financial position of the APSRTC was creating job insecurity to the thousands of employees working in the corporation. In view of such financial difficulty, plans for modernisation of fleet and other amenities to be provided to the passengers could not be invested into. In order to optimise the working capacity with the existing assets of RTC and also to study and suggest measures which could be under taken by the Government in the context of its assurance given by the Govt., on merger of APSRTC with the Govt., a committee with Sri. C. Anjaneya Reddy, IPS, Retired, as Chairman was constituted by the Government vide G.O.Ms.No.29, T, R& B (TR-II) Department, dated 14.06.2019 to study and suggest steps to be taken to improve the sustainability of APSRTC with following terms of reference:

(i) To work out the modalities for the merger, the implications relating to this decision and ways to address the arising issues.

(ii) Feasibility of substituting the present diesel buses with electric buses and the way forward.

(iii) Addressing the issues of clearance of outstanding dues to employees, accumulated bank loans current liabilities

(iv) To examine the current cost of operation with break up on all the expenditure items, suggest measures to reduce the expenditure and improve the efficiency parameters.

The committee suggested various options including for absorption of establishment of APSRTC into Government to address the situation. The Government after careful consideration of the merits of the suggestions and recommendations made by the committee has decided by its resolution in its Cabinet meeting held on 4-09-2019 to adopt option 1 i.e. creation of new department by name Public Transport Department (PTD) with Head of Department who should also be the ex-officio V.C. and M.D. of APSRTC. And absorption of establishment of APSRTC into PTD on "as is where is" condition along with other recommendations as future course of action to ensure that APSRTC is run on profitable lines and at the same time the employees also continue to serve the corporation and eke out their livelihood while they serve in various capacities.

The process involves continuing the operations of APSRTC as before, with the employees being absorbed into the Government into an appropriate cadre to be subject to such rules to be framed by the Government regulating their service conditions, organising the cadre under the Presidential Order in accordance with the Law. The operations under taken hither to under the APSRTC shall be continued with the public transport department which is to be newly created department in conjunction with Board of Directors of APSRTC who shall continue to be responsible for the day to day operations and activities including up keep of movable and immovable assets. Since the subject matter involves absorption of the employees working in PSU into State Public Services referable to Entry 41 of List II of the Seventh Schedule of the Constitution. It is considered expedient to provide a Legislative basis to enable the process envisaged and to carry out the objectives contained in the policy decision of the Government.

It is also noticed that there is a general prohibition of absorption of employees working in PSU into public service under Act 14 of 1997 and therefore in the facts and circumstances relevant to the operations of the APSRTC and the decision of the Government, a separate legislation is considered expedient to bring about the implementation of the above policy.

Bill to provide for absorption of the employees of APSRTC into Government Service and to provide for the matters connected therewith and incidental thereto.

The Bill seeks to give effect to the above decisions.

**PERNI VENKATARAMAIAH**,

Minister for Transport

# FINANCIAL MEMORANDUM

The proposal pertains to the absorption of employees of Andhra Pradesh State Road Transport Corporation (APSRTC) into the Government service by creating a department namely "Public Transport Department" (PTD) under the Administrative control of Transport, Roads & Buildings (TR&B) Department of A.P. Secretariat.

2. The APSRTC was formed under The Road Transport Corporation Act, 1950 by GO Ms. No. 36, Home (Transport-IV) dated 06-01-1958 with a contributory capital of Rs.61.07 Cr by Government of India (GoI) and contributory capital of Rs.140.20 Cr by theGovernment of Andhra Pradesh (GoAP) in the ratio of 31:69 respectively. The Corporation was mandated to provide safe, reliable, punctual and comfortable public transport services at economical fares.

3. After bifurcation of erstwhile State of Andhra Pradesh into Andhra Pradesh and Telangana, the APSRTC has a fleet of 12027 buses operating from 108 major and 311 minor bus stations. It provides transport for 14123 villages (81% of all villages in AP). For the few years, the Corporation's finances have been suffered and the cost of operations is Rs.44.72 per km, whereas the revenue earned is Rs.38.19 per km leaving a deficit of Rs.6.53 per km. The Corporation has outstanding liabilities of Rs.6938 Cr. (as on **30.09.2019**) and losing Rs.100 Cr every month. The Corporation has been borrowing funds from banks and financial institutions, resulting in a cumulative debt of Rs.3450 Cr. and an interest burden of about Rs. 320 cr. per annum.

4. The demand for merger of Corporation in Government has been coming forth because of financial insecurity in the minds of the employees consequent upon the Corporation running into losses year after year. To remove the insecurity in the minds of employees and to run the Corporation on efficient manner and to provide optimum facilities to the passengers, Government have given assurance regarding merger of employees of APSRTC with the State Government service and to take steps to improve the sustainability of APSRTC.

5. The expenditure on account of absorption of employees of APSRTC in Government service would be about approximately Rs.3600.00 crore per annum towards Pay, DA, HRA, Allowances and incentives, Gratuity provision, Leave Encashment provision etc., as entitled by the employees.

6. The cadre wise details of employees to be absorbed in PTD (i.e. 51,488) and the details of estimated Revenue of APSRTC together with the proposed plan of clearance of all current liabilities are enclosed herewith as Annexure I & II respectively, as advised by Finance Dept.

**PERNI VENKATARAMAIAH**,

Minister for Transport

## ANNEXURE I TO FINANCIAL MEMORANDUM

### Cadre wise details of Posts to be created in Public Transport Department

| Sl.No. | Category | Number of Posts |
|---|---|---|
| | **OPERATIONS DEPARTMENT** | |
| 1 | ASST.MANAGER(TRAFFIC) | 107 |
| 2 | SUPDT (TRAFFIC) | 130 |
| 3 | DY.SUPDT (TRAFFIC) | 90 |
| 4 | T.I GR.III | 179 |
| 5 | DEPOT CLERK | 226 |
| 6 | TTI | 138 |
| 8 | ADC | 1762 |
| 9 | CONTROLLERS | 286 |
| 10 | DRIVERS | 20355 |
| 11 | L.V.DRIVERS | 7 |
| 12 | CONDUCTORS | 17899 |
| | **Sub-total** | **41179** |
| | **MECHANICAL ENGG.DEPARTMENT** | |
| 1 | ASST.ENGINEER (MECH) | 105 |
| 2 | SUPDT (MECH) | 96 |
| 3 | DY.SUPDT (MECH) | 100 |
| 4 | LEADING HAND/VI | 343 |
| 5 | MECHANICS | 2308 |
| 6 | ELECTRICIAN (A/C:D/C) | 309 |
| 7 | TYRE MECHANIC | 217 |
| 8 | COACH BUILDER | 255 |
| 9 | COACH BUILDER CASUAL | 1 |
| 10 | PANEL BEATER | 12 |
| 11 | PAINTER | 87 |
| 12 | WELDER / TINSMITH | 85 |
| 13 | TRIMMER | 94 |
| 14 | BLACK SMITH | 79 |
| 15 | HAMMER MAN | 68 |
| 16 | M/W MECH. | 11 |
| 17 | MACHINIST | 18 |
| 18 | SHOP CLERK | 0 |
| 19 | PUMP ATTENDANT | 0 |
| 20 | HELPER | 835 |
| 21 | SHRAMIK | 1765 |
| 22 | SHRAMIK CASUAL | 7 |
| | **Sub-total** | **6795** |
| | **M.E.D.(VUL)** | |
| 1 | ASST.ENGINEER (VUL) | 2 |
| 2 | SUPDT (VUL) | 0 |

| | | |
|---|---|---|
| 3 | DY.SUPDT (VUL) | 4 |
| 4 | LEADING HAND(VUL) | 11 |
| 5 | VULCANISER | 92 |
| 6 | M.W.MECHANIC (VUL) | 3 |
| 7 | SHOP CLERK (VUL) | 0 |
| 8 | ELECTRICIAN A/C (VUL) | 2 |
| 9 | SHRAMIK (VUL) | 34 |
| | **Sub-total** | **148** |
| | **MED - CANTEEN** | |
| 1 | CANTEEN MANAGER | 0 |
| 3 | HEAD COOK | 0 |
| 4 | ASST. COOK | 0 |
| 6 | COFFEE & TEA MAKER | 0 |
| 7 | SUPPLIERS | 0 |
| 8 | VESSEL CLEANER | 0 |
| | **Sub-total** | **0** |
| | **PERSONNEL DEPARTMENT** | |
| 1 | ASST.MANAGER (P) | 38 |
| 2 | SUPERINTENDENT (P) | 44 |
| 3 | DY.SUPERINTENDENT (P) | 83 |
| 4 | STENOGRAPHER | 0 |
| 5 | TYPIST | 6 |
| 6 | SR.ASST (P) | 193 |
| 7 | JR.ASST (P) | 309 |
| 9 | ROUTINE CLERK | 34 |
| 10 | RECORD TRACER | 103 |
| 12 | ATTENDER | 7 |
| 15 | SWEEPER | 5 |
| | **Sub-total** | **822** |
| | **FINANCE DEPARTMENT** | |
| 1 | ASST.MANAGER (F) | 47 |
| 2 | SUPERINTENDENT (F) | 53 |
| 3 | DY.SUPERINTENDENT (F) | 103 |
| 4 | SUPERINDENT(AUDIT) | 1 |
| 5 | DY. SUPDT. (AUDIT) | 2 |
| 6 | SUPERINTENDENT(CASH) | 1 |
| 7 | SR.ASST(AUDIT) | 2 |
| 8 | SR.ASST(CASH) | 0 |
| 9 | SR.ASST(FINANCE) | 186 |
| 10 | JR.ASST(FINANCE) | 323 |
| | **Sub-total** | **718** |
| | **CIVIL ENGG. DEPARTMENT** | |
| 1 | ASST.ENGINEER(CIVIL) | 28 |
| 2 | ASST.ENGINEER(ELEC) | 2 |
| 3 | SECTION OFFICER(CIVIL) | 10 |
| 4 | SECTION OFFICER(ELEC) | 0 |
| 5 | DY.SECTION OFFICER(CIVIL) | 3 |
| 6 | DY.SECTION OFFICER(ELEC) | 0 |
| 7 | ASST.SEC.OFFICER(CIVIL) | 5 |
| 8 | ASST.SEC.OFFICER(ELEC) | 0 |

| | | |
|---|---|---|
| 9 | T R A C E R | 0 |
| 11 | FIELD MAN (MM) | 6 |
| 13 | W.INSP(NON-TECH)/NTM | 7 |
| 14 | W.INSP(TECHNICAL)/TM | 1 |
| | **Sub-total** | **62** |
| | **STATISTICAL DEPARTMENT** | |
| 1 | ASST.MANAGER(STAT) | 3 |
| 2 | SUPDT (STAT) | 1 |
| 3 | DY.SUPDT (STAT) | 1 |
| 4 | SR.ASST(STAT) | 0 |
| 5 | JR.ASST(STAT) | 0 |
| | **Sub-total** | **5** |
| | **MEDICAL DEPARTMENT** | |
| 1 | A.M.Os | 1 |
| 2 | ASST. NURSING SUPD. | 1 |
| 3 | HEAD STAFF NURSE | 3 |
| 4 | PHYSIOTHERAPIST | 1 |
| 5 | STAFF NURSE | 26 |
| 6 | RADIOGRAPHER | 1 |
| 7 | PHARMACIST | 22 |
| 8 | ECG TECHNICIAN | 1 |
| 10 | LAB.TECHNICIAN | 18 |
| 11 | LAB.ASSISTANT | 1 |
| 12 | DARK ROOM ASST. | 0 |
| 14 | DRESSER/MNO/FNO | 8 |
| 15 | ANM | 0 |
| 16 | WARD BOY/WARD GIRL | 3 |
| 17 | THOTI | 0 |
| 18 | TAILOR | 0 |
| | **Sub-total** | **86** |
| | **PURCHASE DEPARTMENT** | |
| 1 | ASST.MANAGER (PUR) | 3 |
| 2 | SUPERINTENDENT (PUR) | 0 |
| 3 | DY.SUPDT. (PUR) | 1 |
| 4 | SR.ASST(PURCHASE) | 2 |
| 5 | JR.ASST(PURCHASE) | 6 |
| | **Sub-total** | **12** |
| | **STORES DEPARTMENT** | |
| 1 | ASST.MANAGER (MAT) | 34 |
| 2 | SUPERINTENDENT (MAT) | 15 |
| 3 | DY.SUPDT (MAT) | 29 |
| 4 | SR.ASST(MAT) | 23 |
| 5 | JR.ASST(MAT) | 69 |
| 7 | STORES ATTENDANTS/KHALASI | 39 |
| 8 | KHALASI (CASUAL) | 4 |
| 9 | CARPENTER GR.II | 0 |
| | **Sub-total** | **213** |
| | **SECURITY WING** | |
| 1 | CHIEF SECURITY INSPECTOR | 4 |
| 2 | SECURITY INSPECTOR | 7 |

| | | |
|---|---|---|
| 3 | SECURITY.SUB.INSPECTOR | 6 |
| 4 | SEC.ASST.SUB.INSPECTOR | 37 |
| 5 | RTC HEAD CONSTABLE | 180 |
| 6 | RTC CONSTABLE | 815 |
| 7 | VIG.INSP (CI-POLICE) | 2 |
| 8 | SI(POLICE) | 0 |
| 9 | HC(POLICE) | 0 |
| 10 | CONSTABLE(POLICE) | 0 |
| | **Sub-total** | **1051** |
| | **GRAND TOTAL (EXCL.OFFICERS)** | **51091** |
| | **Officers** | |
| 1 | **V.C&M.D** | 1 |
| 2 | **DIR(V&S)** | 0 |
| 3 | **ED's** | 7 |
| 4 | **HOD's** | 22 |
| 5 | **SSO's** | 88 |
| 6 | **JSO's** | 279 |
| | **TOTAL** | **397** |
| | **GRAND TOTAL INCL.OFFICERS** | **51488** |

PERNI VENKATARAMAIAH
Minister for Transport

## ANNEXURE II TO FINANCIAL MEMORANDUM

### Details of estimated Revenue of APSRTC and Current liabilities

a. **The Cadre wise number of employees to be absorbed in Public Transport Department and the tentative financial liability to be borne by the Government consequent to the absorption is furnished below:**

1. Total sanctioned strength of all categories of employees = 58,953
2. The present working strength of all categories of employees = 51,488 **(Details enclosed)**
3. The Monthly tentative financial liability to be borne by the Government consequent to absorption = Rs.300 Cr.
4. The Yearly tentative financial liability to be borne by the Government consequent to absorption = Rs.3600 Cr.

b. The number of posts to be created in PTD may be limited to the 51,488 Regular employees presently working in APSRTC.

c. The details of estimated Revenue of APSRTC in the left over 3 months period of 2019-20, and in the ensuing two years together with the proposed plan for clearance of all current liabilities are given below.

(Rs. in Cr.)

| S.No | Particulars | Current Liabilities | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| | Ticket & Other Revenue p.m. | | 483 | 506 | 582 |
| 2 | Cost per month excl. Personnel p.m. | | 300 | 320 | 340 |
| 3 | **Surplus per month (1-2)** | | **183** | **186** | **242** |
| 4 | **Surplus for 12 Months** | | **549** | **2232** | **2904** |
| 5 | **Capital Payments** | | | | |
| | a. Loan Repayments | | 165 | 500 | 575 |
| | b. Civil Engg. Payments | | 10 | 30 | 30 |
| | Total Capital Payments | | **175** | **530** | **605** |
| 6 | **Surplus Revenue** | | **374** | **1702** | **2299** |
| 7 | **Other Payments** | | | | |
| | a. CCS | 325 | 258 | 67 | 0 |
| | b. PF | 907 | 116 | 791 | |
| | c. SBT & SRBS | 800 | | | 800 |
| | d. Leave Encashment 2013 & 2014 Bonds | 47 | | 47 | |
| | e. Leave Encashment 2017 & 2018 | 105 | | 105 | |
| | f. RPS 2017 Arrears | 1504 | | 692 | 812 |
| 8 | **Total Other Payments** | 3688 | 374 | 1702 | 1612 |
| 9 | **Net Surplus to Govt.** | | **0** | **0** | **687** |

The current liabilities which are due to employees are to be paid on priority, since these amounts are overdue to the employees for past several months. Any delay in clearance of the current liabilities payable to employees would create unrest among employees after absorption into PTD.

The net surplus available would be Rs.687 Cr. in 2021-22 only after discharge of current liabilities Rs. 3688 Cr. in 2019-20 and 2020-21.

After discharging current liabilities, the net surplus that can be transferred to Govt. from the Financial Year 2021-22 onwards. Further the scope for transfer of surplus funds from APSRTC to Government can be estimated reasonably for 2022-23 and subsequent years.

PERNI VENKATARAMAIAH
Minister for Transport

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(2), 3, 4, 5, 6, 8 the Bill authorize the Government to issue notification to carry out the purposes of the Act.

The above provision of the Bill regarding Delegated Legislation is thus of a normal type and mainly intended to cover matters of procedure.

PERNI VENKATARAMAIAH
Minister for Transport

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Absorption of Employees of Andhra Pradesh Road Transport Corporation into Government Service Bill, 2019. After it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

PERNI VENKATARAMAIAH
Minister for Transport

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 53వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు మరియు అందుకు సంబంధించిన మరియు దానికి ఆనుషంగికమైన విషయములను నిబంధించుట కొరకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

(ఎ) "ఎపిఎస్ఆర్‌టిసి" అనగా రోడ్డు రవాణా కార్పొరేషన్ల చట్టము, 1950 (1950లో 64వ చట్టము)లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అని అర్థము;

(బి) "ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులు" అనగా ఎపిఎస్ఆర్‌టిసి యొక్క హాజరు పట్టికలలో పేర్లు నమోదై ఉన్నట్టి రెగ్యులరు ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 (2014లోని 6వ కేంద్ర చట్టము) యొక్క 82వ పరిచ్ఛేదముతో కలిపి చదువబడిన 4వ పరిచ్ఛేదమును అనుసరించి నిర్వచించబడినట్టి ఆంధ్రప్రదేశ్ అవశిష్ట రాష్ట్రములో ఈ చట్టము అమలులోనికి వచ్చు తేదీ నాటికి పనిచేయుచున్నట్టి రెగ్యులరు ఉద్యోగులు అని అర్థము;

(సి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము;

(డి) "ప్రభుత్వ సర్వీసు" అనగా ఏదేని ప్రభుత్వ కార్యాలయము లేదా సంస్థలోని సర్వీసులు అని అర్థము;

(ఇ) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము.

ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులను చేర్చుకొనుట.

3. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్‌రంగ సంస్థల ఉద్యోగులను పబ్లిక్ సర్వీసులో విలీనము చేయుటను నిషేధించు చట్టము, 1997" (1997లో 14వ చట్టము)లో అందుకు విరుద్ధముగా ఏమిఉన్నప్పటికీ ఈ చట్టము ప్రారంభపు తేదీన మరియు అప్పటి నుండి ఎపిఎస్ఆర్‌టిసికి చెందిన ఉద్యోగులందరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే అధిసూచించబడునట్లుగా ప్రభుత్వ సర్వీసులోని అట్టి శాఖలోనికి చేర్చుకొనబడినట్లవుతుంది.

నియమములను వర్తింపచేయుట.

4. చేర్చుకొనబడిన ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు నిర్దిష్టముగా వర్తింపచేయదగు నియమములను అధిసూచన ద్వారా ప్రభుత్వము ఇతర విధముగా నిబంధించిననే తప్ప, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపచేయదగు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా లేదా శాసనము క్రింద చేయబడిన అన్ని నియమములు ఈ చట్టము వలన ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనబడిన ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు వర్తింపచేయబడవలెను.

సేవా షరతుల క్రమబద్ధీకరణ.

5. చేర్చుకొనబడిన ఉద్యోగుల సర్వీసు షరతులను క్రమబద్ధం చేయుటకై అట్టి నియమములను చేయుటకు ప్రభుత్వము సమర్థత కలిగి ఉండవలెను మరియు చేర్చుకొనబడిన ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులు వాటికి లోబడి ఉండవలెను.

చిక్కులను తొలగించుటకు అధికారము.

6. ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కును ఏర్పడినపుడు అట్టి ఇబ్బందిని తొలగించు నిమిత్తము ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా ఉత్తరువు చేయవచ్చును.

ఇతర శాసనములను అధిగమించుటకు అధికారము.

7. ఈ చట్టపు నిబంధనలు తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో అసంగతముగా ఏమిఉన్నప్పటికీ అమలు కలిగి ఉండును.

నియమములను చేయుటకు అధికారము.

8. (1) ఈ చట్టములోని నిబంధనలను అమలుపరచుటకై సాధారణముగా అట్టి నియమములను చేయుటకు ప్రభుత్వమునకు అధికారము ఉండును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకుపూర్వము చేయబడిన దేనిశాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు-కారణాలు

శాసనము ఆవశ్యకము అయినందున భారత సంవిధానపు జాబితా-Iలోని 43వ మరియు 44వ నమోదుకు నిర్దేశించదగు శాసనాధికారమును పురస్కరించుకొని పార్లమెంటు 1950 సం॥లో రోడ్డు రవాణా చట్టము, 1950ను తీసుకువచ్చింది.

సదరు చట్టములోని 3వ పరిచ్ఛేదము క్రింద ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నిజాం రాష్ట్ర రైల్వేలు మరియు రోడ్డు రవాణా శాఖ (ఎన్ఎస్ఆర్‌టిడి)ను సంస్థలోనికి తగురీతిగా విలీనంచేస్తూ 06-01-1958 తేదీగల జి.ఒ.ఎం.ఎస్.నెం.36 ద్వారా హోమ్ (టిఆర్.IV) శాఖ ఎపిఎస్ఆర్‌టిసిని స్థాపించింది.

బస్సుల సముదాయంతో ఏర్పాటు చేయబడిన నాటి నుండి ఎపిఎస్ఆర్‌టిసి ఉమ్మడి రాష్ట్ర అవసరాలను తీరుస్తున్నది. సదరు చట్టంలోని 45వ పరిచ్ఛేదముతో కలిపి చదవబడిన 34వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షక సాధారణ అధికారములకు లోబడి 5వ పరిచ్ఛేదము క్రింద ఉద్దేశించినట్లుగా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ నామనిర్దేశిత సభ్యులతో కూడిన డైరెక్టర్ల బోర్డులో సంస్థ నిర్వహణను నిహితంచేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టము, 2014 (2014లో 6వ చట్టము)లో ఎపిఎస్ఆర్‌టిసిని, సదరు చట్టములోని 68 మరియు 71 పరిచ్ఛేదముల క్రింద తదుపరి వచ్చే రాష్ట్రములు చేపట్టే ఆస్తుల విభజనకు లోబడి సదరు పునర్వ్యవస్థీకరణ చట్టపు తొమ్మిదవ అనుసూచిలో చేర్చడం జరిగింది.

06-01-1958 తేదీగల హోమ్ (టిఆర్-IV) శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం.36 ద్వారా స్థాపించబడిన అసలు మొదటి సంస్థ, మోటారు వాహనముల చట్టము క్రింద అంతర్‌రాష్ట్ర రూట్లతో సహా ఆంధ్రప్రదేశ్ భూ ఉపరితలంపై తన కార్యకలాపములను క్రమబద్ధం చేసుకొంటూ అవశిష్ట రాష్ట్రంలో మిగిలి ఉన్నది. వివిధ కారణాల రీత్యా ఎపిఎస్ఆర్‌టిసి కార్యకలాపాలు లాభసాటిగా లేనట్లు కనుగొనబడినదని సాధారణంగా తెలియవచ్చింది. మరియు దాని కార్యకలాపాలు మరియు వివిధ కారణాల రీత్యా అది పేరుకుపోయిన నష్టాలతో నడుస్తున్నది. ఎపిఎస్ఆర్‌టిసి అనిశ్చయమైన ఆర్థిక పరిస్థితి, సంస్థలో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులకు ఉద్యోగ అభద్రతను కూడా కల్పిస్తున్నట్లు ప్రజా బాహుళ్యంలో చోటు చేసుకొన్నది. అట్టి ఆర్థిక ఇబ్బంది దృష్ట్యా వాహనాల ఆధునీకీకరణ మరియు ప్రయాణీకులకు కల్పించవలసిన ఇతర సౌకర్యాల కొరకు ప్రణాళికలను అన్వేషించుటకు వీలులేకపోయింది. ఆర్‌టిసికి ప్రస్తుతమున్న ఆస్తులతో పని సామర్థ్యాన్ని ఆశించిన స్థాయికి తీసుకురావడానికి మరియు ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులను చేర్చుకోవాలన్న నిర్ణయాన్ని అధ్యయనంచేసి ఆ సందర్భంగా ప్రభుత్వం తీసుకొనగలిగే చర్యలను సూచించుటకుగాను ఈ క్రింది నిర్దేశపు షరతులతో ప్రభుత్వము, 14-06-2019 తేదీగల టి.ఆర్ అండ్ బి (టిఆర్-II) శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం.29 ద్వారా విశ్రాంత ఐపిఎస్ అధికారి శ్రీ. సి. ఆంజనేయరెడ్డి ఛైర్మన్‌గా ఒక కమిటీని ఏర్పాటుచేసింది:-

(i) విలీనానికి విధి విధానాలను, ఈ నిర్ణయానికి సంబంధించి సూచనలను రూపొందించుట మరియు అందువలన ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించుట.

(ii) ప్రస్తుతమున్న డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టుట మరియు ఆ విధంగా ముందుకు వెళ్ళుటకు గల సాధ్యాసాధ్యములు.

(iii) ఉద్యోగులకు మిగిలివున్న బకాయిలను, పేరుకుపోయిన బ్యాంకు ఋణాలను మరియు ప్రస్తుతమున్న అప్పులను తీర్చుటకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుట.

(iv) అన్ని ఖర్చు అంశాలపై విడివిడిగా ప్రస్తుత నిర్వహణా వ్యయాన్ని పరిశీలించి, ఖర్చును తగ్గించి సామర్థ్య ప్రమాణాలను మెరుగుపరచుటకు గల చర్యలను సూచించుట.

కమిటీ, పరిస్థితిని చక్కదిద్దడానికై ఎపిఎస్ఆర్‌టిసిని ప్రభుత్వంలోనికి చేర్చుకొనుటకు వివిధ అవకాశాలను సూచించింది. కమిటీ చేసిన సూచనలు మరియు సిఫారసుల యోగ్యతలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత ప్రభుత్వము మొదటి అభిమతాన్ని అంటే, ఎపిఎస్ఆర్‌టిసి పదవిరీత్యా వి.సి. మరియు ఎమ్.డి.గా కూడా ఉండవలసిన శాఖాధిపతితో ప్రజా రవాణాశాఖ (పిటిడి) అనే కొత్త శాఖను ఏర్పాటుచేయుటను అనుసరించాలని 04-09-2019వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానం ద్వారా నిర్ణయించింది. ఎపియస్ఆర్‌టిసి లాభదాయక మార్గాలలో నడుస్తుందని మరియు అదే సమయంలో ఉద్యోగులు కూడా సర్వీసులో ఉన్నప్పుడు వారి జీవనోపాధిని కొనసాగిస్తూనే ఉండటానికి భవిష్యత్ చర్యగా వివిధ సామర్థ్యాలతో పాటు ఇతర సిఫారసులతో ఎపిఎస్ఆర్‌టిసిని పిటిడి లోనికి చేర్చుకోవడం అవశ్యకం అయింది.

శాసనము ననుసరించి రాష్ట్రపతి ఉత్తరువుల క్రింద ఉద్యోగుల సేవా షరతులను క్రమబద్ధం చేస్తూ, క్యాడరును వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వముచే రూపొందించబడునట్టి నియమములకు లోబడి ప్రభుత్వములోని ఒక సముచితమైన క్యాడరులోనికి చేర్చుకొనబడుతున్న ఉద్యోగులతో ఇంతకు ముందు ఉన్నట్లే ఎపిఎస్ఆర్‌టిసి కార్యకలాపాలను కొనసాగించుట ఈ ప్రక్రియతో కూడి ఉన్నది. ఎపిఎస్ఆర్‌టిసి క్రింద ఇప్పటి వరకు నిర్వహించిన కార్యకలాపాలు, చర మరియు స్థిరాస్తుల నిర్వహణతో పాటు రోజువారీ ప్రక్రియలు మరియు కార్యకలాపాల బాధ్యతను కొనసాగించవలసిన ఎపిఎస్ఆర్‌టిసి డైరెక్టర్ల బోర్డుతో కలిపి కొత్తగా ఏర్పాటు చేయబడే ప్రజా రవాణా శాఖతో కొనసాగించబడవలెను. సంవిధానపు ఏడవ అనుసూచి యొక్క జాబితా IIలోని 41వ నమోదుకు నిర్దేశించదగు రాష్ట్ర పబ్లిక్ సర్వీసులలోనికి పిఎస్‌యులో పనిచేస్తున్న ఉద్యోగులను చేర్చుకోవడం అనేది ఈ విషయాంశంలో ఉన్నందున, ఉద్దేశించిన ప్రక్రియకు వీలుకల్పించుటకు మరియు ప్రభుత్వ విధాన నిర్ణయంలో ఉన్నట్టి లక్ష్యాలను నెరవేర్చుటకుగాను ఒక శాసనిక ఆధారమును కల్పించుట అవశ్యకమని భావించడమైనది.

1997లో 14వ చట్టము క్రింద పబ్లిక్ సర్వీసులోనికి పిఎస్‌యులో పనిచేస్తున్న ఉద్యోగులను చేర్చుకోవడంపై ఒక సాధారణ నిషేధము ఉన్నదని కూడా గమనించడం జరిగింది. అందుచేత, ఎపిఎస్ఆర్‌టిసి కార్యకలాపాలు మరియు ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన అంశాలు మరియు పరిస్థితులలో పై విధానమును అమలుచేయుటకు ఒక ప్రత్యేక శాసనము ఆవశ్యకమని భావించడమైనది.

ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు మరియు దానికి సంబంధించిన మరియు అందుకు ఆనుషంగికమైన విషయముల కొరకు నిబంధించుటకైన బిల్లు. ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

పేర్ని వెంకటరామయ్య

రవాణా శాఖమంత్రి

## ఆర్థిక వివరణ

రవాణా రోడ్లు మరియు భవనములు (టిఆర్&బి) శాఖ ఆంధ్రప్రదేశ్ సచివాలయ పరిపాలనా నియంత్రణ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎపియస్ఆర్‌టిసి) ఉద్యోగులను "పబ్లిక్ రవాణా శాఖ" (పిటిడి) అను పేరుగల ఒక శాఖను సృష్టిస్తూ ప్రభుత్వ సర్వీసులో చేర్చుకునేందుకు వీలుగా ప్రతిపాదించడమైనది.

2. మితమైన ఛార్జీలతో పబ్లిక్ రవాణా సేవలను క్షేమదాయకముగా విశ్వసనీయమైన నిర్ణీత సమయములలో సౌకర్యవంతమైన విధముగా సమకూర్చేందుకు భారత ప్రభుత్వ వాటాగా (జిఒఐ) రూపాయలు 61.07 కోట్లు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా (జిఒఎపి) మూలధనముగా రూపాయలు 140.20 కోట్లు ఉండే విధముగా 31:69 దామాషాలో సమకూర్చడం ద్వారా 06-01-1958 తేదీ గల హోమ్ (రవాణా-IV) శాఖ జి.ఒ.ఎమ్.ఎస్.నెం.36 ద్వారా రోడ్డు రవాణా సంస్థ చట్టము, 1950 క్రింద ఎపిఎస్ఆర్‌టిసి రూపొందించబడింది.

3. లోగడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాగా విడిపోయిన తరువాత 108 మేజరు బస్‌స్టేషన్లు, 311 మైనరు బస్ స్టేషన్లు ద్వారా ఎపిఎస్ఆర్‌టిసి 12027 బస్సులను నిర్వహిస్తున్నది. అది 14123 గ్రామాలకు ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాలన్నింటికి 81 శాతము రవాణా సదుపాయమును సమకూరుస్తుంది. గత కొద్ది సంవత్సరాల నుండి సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. బస్సులను నిర్వహించడంలో కిలోమీటరుకు రూపాయలు 44.72 ఖర్చు అవుతుండగా వాటి వలన రెవిన్యూ రాబడి కిలోమీటరుకు రూపాయలు 38.19గా ఉంటుంది. అందుచేత కిలోమీటరుకు రూపాయలు 6.53ల లోటు ఏర్పడుతున్నది. సంస్థకు (30-09-2019 నాటికి) రూపాయలు 6938 కోట్ల రావలసిన బకాయిలు వుండగా ప్రతి నెల రూ.100 కోట్లు నష్టపోవడం జరుగుతున్నది. బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుండి సంస్థ నిధులను అప్పు రూపములో సమకూర్చుకుంటున్నందున రూ.3450 కోట్ల సంచిత రుణం ఏర్పడుతున్నది. సదరు రుణముపై ఏటా సుమారు రూ.320 కోట్లు వడ్డీ రూపంలో చెల్లించవలసి వస్తుంది.

4. ఏటేటా నష్టాలతో నడుస్తున్న సంస్థ పరిస్థితి దయనీయంగా మారుతున్నందున సంస్థ ఉద్యోగుల హృదయాలలో ఆర్థిక అభద్రత చోటు చేసుకోవడం వల్ల సంస్థను ప్రభుత్వములో చేర్చుకోవలసినదనే డిమాండు రోజురోజుకూ అధికమవుతున్నది. సదరు అభద్రతాభావాన్ని తొలగించేందుకు ప్రయాణీకులకు అత్యంత అనుకూలమైన సదుపాయములను సమకూర్చడం ద్వారా సంస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు సదరు ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోకి విలీనం విషయములో ప్రభుత్వము ఒక హామీ ఇచ్చింది. ఎపిఎస్ఆర్‌టిసి మెరుగైన స్తోమతను కలిగివుండేందుకు వీలుగా ప్రభుత్వము చర్యలు చేపడుతున్నది.

5. ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోకి చేర్చుకోవడం వలన వారి వేతనము, కరవుభత్యము, ఇంటి అద్దె భత్యము, భత్యములు మరియు ప్రోత్సాహకములు, గ్యాట్యుటీ, సెలవును నగదు రూపములో మార్చుకొనుటకు మొదలైన వాటికి సంబంధించి సుమారు ఏటా రూ. 3600.00 కోట్లు అవసరమవుతాయి.

6. పిటిడిలో చేర్చుకునే కేడరు వారీగా ఉద్యోగుల వివరాలు (అనగా 51,488 మంది) ప్రస్తుత అన్ని రుణములను తీర్చేందుకై ఆర్థిక శాఖ సలహా మేరకు ప్రతిపాదిత ప్రణాళికను అనుబంధము I & IIలను ఇందు జతపరచడమైనది.

పేర్ని వెంకటరామయ్య

రవాణా శాఖమంత్రి

# ఫైనాన్షియల్ మెమోరాండం

అనుబంధం 1

## ప్రజా రవాణా విభాగంలో ఏర్పాటు చేయనున్న క్యాడర్ వారీ పోస్టుల వివరాలు

| క్రమ సంఖ్య | విభాగం | | పోస్టుల సంఖ్య |
|---|---|---|---|
| | ఆపరేషన్స్ డిపార్ట్మెంట్ | | |
| 1 | అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) | | 107 |
| 2 | సూపరింటెండెంట్ (ట్రాఫిక్) | | 130 |
| 3 | డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) | | 90 |
| 4 | ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గ్రేడ్.3 | | 179 |
| 5 | డిపో క్లర్క్ | | 226 |
| 6 | ట్రావెలింగ్ టికెట్ ఇన్స్పెక్టర్ | | 138 |
| 7 | అసిస్టెంట్ డిపో క్లర్కు | | 1762 |
| 8 | కంట్రోలర్ | | 286 |
| 9 | డ్రైవర్ | | 20355 |
| 10 | లైట్ వెహికల్ డ్రైవర్ | | 7 |
| 11 | కండక్టర్ | | 17899 |
| | | ఉప మొత్తం | 41179 |
| | మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ | | |
| 1 | అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్) | | 105 |
| 2 | సూపరింటెండెంట్ (మెకానికల్) | | 96 |
| 3 | డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్). | | 100 |
| 4 | లీడింగ్ హ్యాండ్ | | 343 |
| 5 | మెకానిక్స్ | | 2308 |
| 6 | ఎలక్ట్రీషియన్ (ఏసీ / డీ సి ) | | 309 |
| 7 | టైర్ మెకానిక్ | | 217 |
| 8 | కోచ్ బిల్డర్ | | 255 |
| 9 | కోచ్ బిల్డర్ (క్యాజువల్) | | 1 |
| 10 | పానెల్ బీటర్ | | 12 |
| 11 | పెయింటర్ | | 87 |
| 12 | వెల్డర్ / టిన్స్ మిత్ | | 85 |
| 13 | ట్రిమ్మర్ | | 94 |
| 14 | బ్లాక్ స్మిత్ | | 79 |
| 15 | హామ్మర్ మాన్ | | 68 |
| 16 | మిల్ రైట్ మెకానిక్ | | 11 |
| 17 | మెషినిస్ట్ | | 18 |
| 18 | షాప్ క్లర్క్ | | 0 |
| 19 | పంప్ అటెండెంట్ | | 0 |
| 20 | హెల్పర్ | | 835 |
| 21 | శ్రామిక్ | | 1765 |
| 22 | శ్రామిక్ (క్యాజువల్) | | 7 |
| | | ఉప మొత్తం | 6795 |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ (వల్కనైజింగ్) | | |
| | 1 | అసిస్టెంట్ ఇంజనీర్ (వల్కనైజింగ్) | 2 |
| | 2 | సూపరింటెండెంట్ (వల్కనైజింగ్ ) | 0 |
| | 3 | డిప్యూటీ సూపరింటెండెంట్ (వల్కనైజింగ్ ) | 4 |
| | 4 | లీడింగ్ హ్యాండ్ (వల్కనైజింగ్ ) | 11 |
| | 5 | వల్కనైజర్ | 92 |
| | 6 | మిల్ రైట్ మెకానిక్ (వల్కనైజింగ్ ) | 3 |
| | 7 | షాప్ క్లర్క్, (వల్కనైజింగ్ ) | 0 |
| | 8 | ఎలక్ట్రీషియన్ ఏ సి | 2 |
| | 9 | శ్రామిక్ (వల్కనైజింగ్ ) | 34 |
| | | ఉప మొత్తం | 148 |
| | మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ -క్యాంటీన్ | | |
| | 1 | క్యాంటీన్ మేనేజర్ | 0 |
| | 2 | హెడ్ కుక్ | 0 |
| | 3 | అసిస్టెంట్ కుక్ | 0 |
| | 4 | కాఫీ అండ్ టీ మేకర్ | 0 |
| | 5 | సప్లయర్స్ | 0 |
| | 6 | వెస్సల్ క్లీనర్ | 0 |
| | | ఉప మొత్తం | 0 |
| | పర్సనల్ డిపార్ట్మెంట్ | | |
| | 1 | అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) | 38 |
| | 2 | సూపరింటెండెంట్ (పర్సనల్ ) | 44 |
| | 3 | డిప్యూటీ సూపరింటెండెంట్ (పర్సనల్ ) | 83 |
| | 4 | స్టెనోగ్రాఫర్ | 0 |
| | 5 | టైపిస్ట్ | 6 |
| | 6 | సీనియర్ అసిస్టెంట్ (పర్సనల్ ) | 193 |
| | 7 | జూనియర్ అసిస్టెంట్ (పర్సనల్ ) | 309 |
| | 8 | రొటీన్ క్లర్క్ | 34 |
| | 9 | రికార్డు ట్రేసర్ | 103 |
| | 10 | అటెండర్ | 7 |
| | 11 | స్వీపర్ | 5 |
| | | ఉప మొత్తం | 822 |
| | ఫైనాన్స్ డిపార్ట్మెంట్ | | |
| | 1 | అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్ ) | 47 |
| | 2 | సూపరింటెండెంట్ (ఫైనాన్స్) | 53 |
| | 3 | డిప్యూటీ సూపరింటెండెంట్ (ఫైనాన్స్) | 103 |
| | 4 | సూపరింటెండెంట్ (ఆడిట్ ) | 1 |
| | 5 | డిప్యూటీ సూపరింటెండెంట్ (ఆడిట్) | 2 |
| | 6 | సూపరింటెండెంట్ ( కాప్) | 1 |
| | 7 | సీనియర్ అసిస్టెంట్ (ఆడిట్) | 2 |
| | 8 | సీనియర్ అసిస్టెంట్ (కాప్) | 0 |
| | 9 | సీనియర్ అసిస్టెంట్(ఫైనాన్స్) | 186 |
| | 10 | జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) | 323 |
| | | ఉప మొత్తం | 718 |
| | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | | సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ | | |
| | 1 | అసిస్టెంట్ మేనేజర్ (సివిల్) | | 28 |
| | 2 | అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్టికల్) | | 2 |
| | 3 | సెక్షన్ ఆఫీసర్ (సివిల్) | | 10 |
| | 4 | సెక్షన్ ఆఫీసర్ (ఎలక్టికల్) | | 0 |
| | 5 | డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్ (సివిల్) | | 3 |
| | 6 | డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్ (ఎలక్టికల్) | | 0 |
| | 7 | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సివిల్) | | 5 |
| | 8 | అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఎలక్టికల్ ) | | 0 |
| | 9 | ట్రేసర్ | | 0 |
| | 10 | ఫీల్డ్ మాన్ (ఎమ్ ఎమ్) | | 6 |
| | 11 | వర్క్స్ ఇన్స్పెక్టర్ (నాన్ - టెక్)/యెన్ టి ఎమ్ | | 7 |
| | 12 | వర్క్స్ ఇన్స్పెక్టర్ (టెక్నికల్)/టి ఎమ్ | | 1 |
| | | ఉప మొత్తం | | 62 |
| | | స్టాటిస్టికల్ డిపార్ట్మెంట్ | | |
| | 1 | అసిస్టెంట్ మేనేజర్ (స్టాటిస్టికల్) | | 3 |
| | 2 | సూపరింటెండెంట్ (స్టాటిస్టికల్) | | 1 |
| | 3 | డిప్యూటీ సూపరిండెంట్ (స్టాటిస్టికల్) | | 1 |
| | 4 | సీనియర్.అసిస్టెంట్(స్టాటిస్టికల్) | | 0 |
| | 5 | జూనియర్ .అసిస్టెంట్(స్టాటిస్టికల్) | | 0 |
| | | ఉప మొత్తం | | 5 |
| | | మెడికల్ డిపార్ట్మెంట్ | | |
| | 1 | అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు | | 1 |
| | 2 | అసిస్టెంట్. నర్సింగ్ సూపరింటెండెంట్ | | 1 |
| | 3 | హెడ్ స్టాఫ్ నర్స్ | | 3 |
| | 4 | ఫిజియోథెరపిస్ట్ | | 1 |
| | 5 | స్టాఫ్ నర్స్ | | 26 |
| | 6 | రేడియోగ్రాఫర్ | | 1 |
| | 7 | ఫార్మసీట్ | | 22 |
| | 8 | ఈసిజి టెక్నీషియన్ | | 1 |
| | 9 | ల్యాబ్. టెక్నీషియన్ | | 18 |
| | 10 | ల్యాబ్.అసిస్టెంట్ | | 1 |
| | 11 | డార్క్ రూమ్ అసిస్టెంట్ | | 0 |
| | 12 | డ్రెస్సర్/మేల్ నర్సింగ్ ఆర్డర్లీ / ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ | | 8 |
| | 13 | ఎ ఎన్ ఎమ్ | | 0 |
| | 14 | వార్డ్ బాయ్ / వార్డ్ గాళ్ | | 3 |
| | 15 | తోటి | | 0 |
| | 16 | టైలర్ | | 0 |
| | | ఉప మొత్తం | | 86 |

| | | |
|---|---|---|
| | పర్చేజ్ డిపార్ట్మెంట్ | |
| 1 | అసిస్టెంట్. మేనేజర్ (పర్చేజ్ ) | 3 |
| 2 | సూపరిండెంట్(పర్చేజ్ ) | 0 |
| 3 | డిప్యూటీ సూపరిండెంట్ (పర్చేజ్ ) | 1 |
| 4 | సీనియర్.అసిస్టెంట్(పర్చేజ్ ) | 2 |
| 5 | జూనియర్ .అసిస్టెంట్(పర్చేజ్ ) | 6 |
| | ఉప మొత్తం | 12 |
| | స్టోర్స్ డిపార్ట్మెంట్ | |
| 1 | అసిస్టెంట్. మేనేజర్ (మెటీరియల్ ) | 34 |
| 2 | సూపరిండెంట్ (మెటీరియల్ ) | 15 |
| 3 | డిప్యూటీ సూపరిండెంట్ (మెటీరియల్ ) | 29 |
| 4 | సీనియర్.అసిస్టెంట్(మెటీరియల్ ) | 23 |
| 5 | జూనియర్ .అసిస్టెంట్(మెటీరియల్ ) | 69 |
| 6 | స్టోర్స్ అటెండంట్స్ / ఖలాసి | 39 |
| 7 | ఖలాసి (క్యాజువల్ ) | 4 |
| 8 | కార్పెంటర్ గ్రేడ్ -2 | 0 |
| | ఉప మొత్తం | 213 |
| | సెక్యూరిటీ వింగ్ | |
| 1 | చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ | 4 |
| 2 | సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ | 7 |
| 3 | సెక్యూరిటీ సబ్.ఇన్స్పెక్టర్ | 6 |
| 4 | సెక్యూరిటీ అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ | 37 |
| 5 | ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ | 180 |
| 6 | ఆర్టీసీ కానిస్టేబుల్ | 815 |
| 7 | విజిలెన్స్ ఇన్ స్పెక్టర్ (పోలీస్) | 2 |
| 8 | సబ్ ఇన్స్పెక్టర్ (పోలీస్) | 0 |
| 9 | హెడ్ కానిస్టేబుల్ (పోలీస్) | 0 |
| 10 | కానిస్టేబుల్ (పోలీస్) | 0 |
| | ఉప మొత్తం | 1051 |
| | మొత్తం | 51091 |
| | ఆఫీసర్స్ | |
| 1 | వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ | 1 |
| 2 | డైరెక్టర్ విజిలెన్సు అండ్ సెక్యూరిటీ | 0 |
| 3 | ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు | 7 |
| 4 | హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ | 22 |
| 5 | సీనియర్ స్కేల్ ఆఫీసర్లు | 88 |
| 6 | జూనియర్ స్కేల్ ఆఫీసర్లు | 279 |
| | మొత్తం | 397 |
| | ఆఫీసర్లతో సహా మొత్తం | 51488 |

పేర్ని వెంకట రామయ్య
రవాణా శాఖ మంత్రి

# ఫైనాన్షియల్ మెమోరాండం

(అనుబంధం.II)

## ఏ.పి.ఎస్.ఆర్.టి.సి యొక్క అంచనా రాబడి మరియు ప్రస్తుత రుణాలు వివరాలు

(a) ప్రజా రవాణా విభాగంలో విలీనం చేయవలసిన కేడర్ వారీ ఉద్యోగుల సంఖ్య మరియు ప్రభుత్వం భరించవలసి వున్న ఆర్థిక రుణాల ( ఫైనాన్షియల్ లయబిలిటీస్) వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. సంస్థ లోని అన్ని కేటగిరీలకు ఆమోదింపబడిన మొత్తం ఉద్యోగుల సంఖ్య - 58953
2. సంస్థలో కేటగిరీల వారీగా ప్రస్తుతం పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య - 51488 ( వివరాలు జతపరచబడినవి)
3. ప్రభుత్వంలో విలీనం ద్వారా ప్రతి నెలా ప్రభుత్వానికి అయ్యే ఆర్థిక భారం - రూ. 300 కోట్లు
4. సంవత్సరానికి ప్రభుత్వం మీద పడే ఆర్థిక భారం సుమారుగా - రూ. 3600 కోట్లు

(b) ప్రజా రవాణా విభాగంలో ఏర్పాటు చేయవలసిన పోస్టుల సంఖ్య మరియు ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగుల సంఖ్య 51,488

(c) 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంకా మిగిలి ఉన్నటువంటి 3నెలల కాలం యొక్క రాబడి వివరాలు మరియు రాబోయే 2 సంవత్సరాలలో తప్పనిసరిగా తీర్చవలసిన రుణాల వివరాలు ఈ క్రింది పట్టికలో పొందుపరచబడినవి.

రూ.కోట్లలో ...

| క్రమ సంఖ్య | వివరములు | ప్రస్తుత రుణాలు (లయబిలిటీలు) | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| | | | | | (రూ. కోట్లలో) |
| 1 | టిక్కెట్లు & ఇతర ఆదాయం నెలకు | | 483 | 506 | 582 |
| 2. | ఖర్చులు నెలకు సిబ్బంది ఖర్చుతో సహా | | 300 | 320 | 340 |
| 3 | మిగులు నెలకు (1-2) | | 183 | 186 | 242 |
| 4 | 12 నెలలకు మిగులు | | 549 | 2232 | 2904 |
| 5 | క్యాపిటల్ చెల్లింపులు | | | | |
| | a. రుణ చెల్లింపులు | | 165 | 500 | 575 |
| | b. సివిల్ ఇంజినీరింగ్ చెల్లింపులు | | 10 | 30 | 30 |
| | c. మొత్తం క్యాపిటల్ చెల్లింపులు | | 175 | 530 | 605 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | రాబడి మిగులు | | 374 | 1702 | 2299 |
| 7 | ఇతర చెల్లింపులు | | | | |
| | a. సి. సి. ఎస్. | 325 | 258 | 67 | 0 |
| | b. పి. ఎఫ్. | 907 | 116 | 791 | |
| | c. ఎస్. బి. టి.& ఎస్. ఆర్. బి. ఎస్. | 800 | - | - | 800 |
| | d. లీప్ ఎస్ క్యాష్ మెంట్, 2013 & 2017 బాండ్లు | 47 | | 47 | |
| | e. లీప్ ఎస్ క్యాష్ మెంట్ 2017 & 2018 | 105 | | 105 | |
| | f. ఆర్. పి .ఎస్.2017 ఏరియర్స్ | 1504 | | 692 | 812 |
| 8 | మొత్తం ఇతర చెల్లింపులు | 3688 | 374 | 1702 | 1612 |
| 9 | ప్రభుత్వానికి నికర మిగులు | | 0 | 0 | 687 |

(d)ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలు చాలా నెలల నుండి బాకీపడి ఉన్నందున తక్షణ ప్రాధాన్యత ఇవ్వవలసి వున్నది. ఈ బకాయిలు చెల్లించని పక్షంలో ఉద్యోగులలో అశాంతి నెలకొనే అవకాశం ఉంది కాబట్టి పి. టి. డి.(PTD) లోకి విలీనమైన తర్వాత ఈ చెల్లింపులు వెంటనే చేయవలసిన అవసరం ఎంతో ఉన్నది.

(e)2019-20 మరియు 2020-21 సంవత్సర కాలంలో ఉన్న రూ. 3688 కోట్ల తక్షణ చెల్లింపుల బాకీల తీరిపోతే, 2021-22 సంవత్సరానికి నికర మిగులు రూ. 687 కోట్లు ఉంటుంది.

2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ఈ మిగులు మొత్తం గవర్నమెంట్ కి బదిలీ చేయబడుతుంది. ఇక 2022-23 మరియు తదుపరి సంవత్సరాలకు సంబంధించి ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. నుండి వచ్చే మిగులు వివరాలు సరిగా అంచనా వేయగలము.

పేర్ని వెంకట రామయ్య

రవాణా శాఖ మంత్రి

### ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2), 3, 4, 5, 6, 8 అందులో నిర్దిష్టపరచిన విషయముల కొరకు అధిసూచన జారీచేయుటకు ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి.

ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

పేర్ని వెంకటరామయ్య
రవాణా శాఖమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పేర్ని వెంకటరామయ్య
రవాణా శాఖమంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.